TIMES OF VARTHA (26-01-2025)_times of varha main (13-2).qxd 1/26/2025 7:14 AM Page 1

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
ఎడిటర్ : మంఖాల దాసు
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

తెలంగాణ ఆదివారం, 26 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 170 పేజీలు 08 వెల : 6/-

## భువనగిరిలో ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల ధర్నా

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉత్తర భాగం అలైన్మెంట్ మారుస్తామన్నారు

అధికారంలోకి రాగానే మాట మార్చారు

రైతులను రెచ్చగొట్టితే కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరగలేరు

దక్షిణభాగం అలైన్మెంట్ 30 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్లు ఎలా మార్చారు?

ఉత్తర భాగం అలైన్మెంట్ ఎవరికోసం రెండు సార్లు మార్చి మూడోసారి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం పంపడంలో అంతర్యాంఏమిటి?

**బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు కె లక్ష్మణ్**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తర భాగం అలైన్మెంట్ మార్చి రైతులకు ఆదుకుంటామని జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీతో చెప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మాట మార్చడం రైతులకు మోసగించడం కాదా అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు శనివారం ట్రిబుల్ ఆర్ ఉత్తరభాగం భూములు కోల్పోతున్న బిజెపి, టిఆర్ఎస్ సీపీఎం పార్టీల నాయకులు భూనిర్వాసితులు ఐక్యవేదికగా ఏర్పడి మహా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఉత్తర్భాగం అలైన్మెంట్ను రెండుసార్లు మార్చి మూడోసారి అశాస్త్రీయంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో త్రీడి గజిట్ పబ్లికేషన్ జారీ చేయడం జరిగిందని దీంతో గతంలో భూములు

మిగతా 6లో..



## 31న ఉస్మానియా ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన

**మార్చురీ, బాడీ ఫ్రీజింగ్‌లో ఆధునిక పద్ధతులు : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈనెల 31వ తేదీ ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాతో పాటు ఉన్నతాధికారులను ఆదేశించారు. వందేండ్ల భవిష్యత్ అవసరాలకు తగినట్టు పూర్తి ఆధునిక వసతులతో ఆస్పత్రి భవన నిర్మాణం ఉండాలని ఆకాంక్షించారు. దానికోసం ఎక్కడా రాజీపడొద్దని అధికారుల్ని హెచ్చరించారు. శనివారం తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్‌లో మార్పులు సూచిస్తూ, సీఎం దిశానిర్దేశం చేశారు. ఆస్పత్రితో పాటు వైద్య కళాశాల నిర్మాణం,

మిగతా 5లో..

## పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం



- ఏడుగురికి పద్మ విభూషణ్.. 19 మందికి పద్మ భూషణ్..
- 113 మందికి పద్మశ్రీ
- ఏడుగురు తెలుగువారికి పురస్కారాలు
- తెలంగాణ నుంచి ఇద్దరు.. ఏపీ నుంచి ఐదుగురు
- వైద్య విభాగంలో దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్
- ప్రజా వ్యవహారాలు కేటగిరిలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ
- ఏపీ నుంచి నటుడు బాలకృష్ణకు పద్మభూషణ్, మరో నలుగురికి పద్మశ్రీ

న్యూఢిల్లీ: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2025 ఏడాదికి గానూ కేంద్రం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఏడుగురిని పద్మ విభూషణ్, 19 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. పద్మ అవార్డుల్లో ఏడుగురు తెలుగువారున్నారు. వీరిలో తెలంగాణ నుంచి ప్రఖ్యాత వైద్యులు దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి.. పద్మ విభూషణ్‌కు ఎంపికయ్యారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ వరించింది. ఇక ఏపీ నుంచి కళల విభాగంలో సినీనటుడు బాలకృష్ణ పద్మభూషణ్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన టీడీపీ హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనల్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్‌లు పద్మశ్రీ అవార్డులకు ఎంపికైనవారిలో ఉన్నారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు విభాగాల్లో కేంద్రం అందిస్తుంది. కళల, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించినవారిని ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు.

## 4 పథకాలు నేడే షురూ

**నేటి నుంచే ఇందిరమ్మ ఇళ్లు, రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు**

- కొడంగల్ నుంచి శ్రీకారం చుట్టనున్న రేవంత్
- నేడు నారాయణపేట జిల్లా చంద్రవంచకు సీఎం
- తొలుత మండలానికో గ్రామంలో పూర్తిస్థాయిలో
- 622 గ్రామాల్లో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు
- రైతు భరోసా, ఆత్మీయ భరోసా 606 గ్రామాల్లో..
- మార్చి 31లోపు పథకాలు పూర్తిగా అమలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు కీలక పథకాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పథకాలను సర్కారు ప్రారంభించబోతోంది. రైతులకు పంట పెట్టుబడి అందించే రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ప్రారంభం కానున్నాయి. వీటి కోసం ప్రభుత్వం పలు రకాలుగా కసరత్తు చేసింది. విధి విధానాల రూపకల్పన మొదలుకొని.. దరఖాస్తుల స్వీకరణ, గ్రామసభల నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక వంటి ప్రక్రియలు చేపట్టింది. కానీ, లబ్ధిదారుల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాలేదు. పథకాలను మాత్రం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, నాలుగు పథకాలకు సంబంధించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం భట్టి, ముగ్గురు మంత్రులు సమావేశ నిర్ణయాలను సచివాలయంలో మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను మొదటి దశగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల వివరాలు కొలిక్కి రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. నాలుగు పథకాలకు సంబంధించి ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ప్రస్తుతం జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నాయి. దరఖాస్తుల ఖరారు ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున..

మిగతా 4లో..



## ఇందిరమ్మ పేరు పెడితే ఇండ్లు ఇవ్వం..

- కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు ఎట్లా పెడతారు?
- కొత్త రేషన్‌కార్డులపై సిఎంతోపాటు ప్రధాని ఫొటో ఉండాల్సిందే
- కేంద్రం ఉచితంగా బియ్యం ఇస్తుంటే పిఎం ఫొటో ఎందుకు పెట్టరు?
- పిఎం ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకు ఇవ్వాలి?
- కరీంనగర్‌లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
26-01-2025
2

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మొగిలి పల్లి భూమేష్ యాదవ్ గుప్తా ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆయనకు అభినందనలు తెలియ జేస్తు మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించేందుకు అహోర్నిశలు కృషి చేస్తాడని ఆశాభవం వ్యక్తం చేశాడు. ఎల్లవేళలా ఆర్యవైశ్యులం ఆయనకు అండగా ఉంటామని సుధాకర్ తెలిపారు.పూల బొకేతో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చర్ల లింగం,ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ సమైక్యతా శిబిరానికి విద్యార్థిని ఎంపిక

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని బి.మానస జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక అయ్యారు. మానస ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ బి.ఎస్.సి.(బి.జడ్,సి) తృతీయ సంవత్సరం చదువుతుంది. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు సమాజ సేవ లో తమ వంతుగా సమాజం నుండి మాదకద్రవ్యాల నిర్మూలన, ప్లాస్టిక్ నిర్మూలకి కృషి చేసారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి వైస్ ప్రిన్సిపాల్స్ శ్రావణి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ అభినందించారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల జాతీయ రహ దారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే..ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన లింగాపురం రవి (36)తన భార్య, పిల్లలతో కామారెడ్డి నుండి ఇంటికి బైక్ పై వెళుతుండగా వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో రవి అక్కడికక్కడే మృతి చెందగా,భార్య పిల్లలకు గాయాలయ్యాయి.గాయపడ్డ భార్య,పిల్లల్ని స్థానికులు108 అంబులెన్స్‌లో కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం లో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఓటరు గా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## పెన్సిల్ పై వినూత్న అవగాహన...




**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర గ్రామానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ మోహన్ జాతీయ ఓటర్లదినోత్సవం పురస్కరించుకొని తనకున్న మైక్రో ఆర్టిస్ట్ కలతో పెన్సిల్ పై మూడు మతాలకు సంబంధించిన గుర్తులను, ఓటు వేసే చూపుడువేలును, పెన్సిల్ లోని గ్రాఫైట్ పై చెక్కారు. ఆయన మాట్లాడుతూ యువతరం ముందుకు వచ్చి స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంద కృష్ణ మాదిగ సమావేశానికి బయలుదేరి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా నిజాంబాద్ మహానగరంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతులు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా దానిని విజయవంతం చేయడానికి బాన్సువాడ నియోజకవర్గం నుండి అన్ని మండల కేంద్రం ల నుండి గ్రామ గ్రామాన నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు మాదిగ, ఉపకులాల ప్రతినిధులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పది సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి పనులు చేపట్టాము

## నా హయంలో నిజామాబాద్ నగరంలో అభివృద్ధి పనులు జరిగాయి

### కమిట్మెంట్ తో పనిచేసి నిజామాబాద్ ను సుందరీకరించాం

### మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**





రెండు విడతలుగా పది సంవత్సరాలపాటు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లోనే నగరం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విజయలక్ష్మి గార్డెన్లో నిర్వహించిన నగర మేయర్ దండు నీతూ కిరణ్, కార్పొరేటర్ల పదవి కాలం ముగియడంతో వారికి నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ సందర్భంగా మాజీ శాసన సభ్యుడు గణేష్ బిగాల హాజరై మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో 10 సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన కరోనా విపత్తును సైతం ఎదురుకోవడం జరిగిందన్నారు. నిజామాబాద్ నగరంలో కమిట్మెంట్తో పనిచేసి నిజామాబాద్ ని అభివృద్ధి పథంలో ఉండే విధంగా చూశాఅన్నారు. గెలిచిన కొత్తలో మున్సిపల్ 13 కోట్లతో విద్యుత్ బకాయాలను కట్టి జీరో చేయడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో కొత్త మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించి నిజామాబాద్ కు వన్నెతెచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదాన్నారు. నగరంలో ఎక్కడ లేని విధంగా మినీ ట్యాంక్బండ్, ఐటీ హబ్, వైకుంఠధామాలు, అర్బన్ పార్కులు, సెంటర్ మీడియన్స్ లైటింగ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేశామని వివరించారు. అందుకే మిస్టర్ డెవలప్మెంట్ గా నిజామాబాద్ అర్బన్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయానని గుర్తు చేశారు. ఎవరు చెప్పినా వినకుండా అండర్ గ్రౌండ్ పనులను పూర్తి చేసి విజయవంతంగా అందరికీ చూపించామన్నారు. 60 డివిజన్లో సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు అందించామన్నారు. పదవి కాలం ముగుయడం అంటే అయిపోయిందని కాదని, మళ్ళీ ఎలక్షన్లు వస్తాయని, అప్పుడు ప్రజా ఆశీర్వాదంతో గెలిచి మళ్ళీ అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్త, మేయర్ నీతు కిరణ్, బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ తడకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణ పురపాలక సంఘ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ





**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణ పురపాలక సంఘ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాన్సువాడ పురపాలక సంఘ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాట్లాడుతూ...బాన్సువాడ పట్టణ తొలి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి జంగంగంగాధర్ .రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కంటే బాన్సువాడ మున్సిపాలిటీ ఒక అడుగు ముందులో ఉందని తెలిపారు.రాజకీయంగా పదవులు వస్తాయి, పోతాయి కానీ చేసిన పని శాశ్వతంగా ఉంటుంది, పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అభినందించారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు దీపాల పరిష్కారం చేశారు. మౌళిక సదుపాయాలను కల్పించేబాధ్యత ఎమ్మెల్యేదేఅయినప్పటికి దానిని పూర్తిస్థాయిలో మెరుగుగా నడిచేలా చూసే బాధ్యత మున్సిపాలిటీ కౌన్సిల్ దే.అందరి మన్ననలు పొందేలా పనిచేసిన పాలకవర్గ సబ్యులకు ధన్యవాదాలు, అభినందనలు. రాబోవు రోజుల్లో ఎన్నికలు వచ్చే వరకు సబ్ కలెక్టర్, మేము ఉంటాము.జరిగిన అభివృద్ధి పనులు చెప్పక తప్పదు,వేరే వేరే పార్టీలలో ఉండచ్చు కానీ,కలిసి పనిచేసే సంస్కృతి బాన్సువాడ లో ఉంది,ఐదుఏండ్లలోవిమర్శలు, మనస్పర్థలు లేవు.ఏ పని చేయాలన్న ప్రజల, అధికారుల సహకారం లేనిది ఎం చేయలేము, సహకారం లేనిదే సరిఅయిన ఫలితాలు రావు. మున్సిపాలిటీ పరిధిలో 650 కోట్ల రూపాయలు అభివృద్ధికి వెచ్చించాం.గత ప్రభుత్వ సహకారంతో పని చేశాను, ఆగిపోయిన పనులకు ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు సమకూర్చుకుంటున్నాం, ఎన్నికల తరువాత రేవంత్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 10 కోట్లు మంజూరు చేశారు.ఒక వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు శుభ్రత గురించి వివరించాలని యోచన,శుభ్రత ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుంది.నేను ఎమ్మెల్యేగా అయిన సమయంలో రెండే మంచి నీటి ట్యాంకులు ఉండేవి,ఇప్పుడు 52 కోట్లతో అమృత్ 2.0 పథకం ద్వారా బాన్సువాడలో 50లక్షల లీటర్ల పైచిలుకు కెపాసిటీతో తాగునీటి ట్యాంకులు నిర్మిస్తాం, రాబోయే 50 సంవత్సరాల వరకు బాన్సువాడ పట్టణానికి తాగునీటి ఎద్దడిలేకుండాచేస్తాం.బాన్సువాడలో సుమారు 600 మంది మాత్రమే ఇండ్ల కోసం వార్డు సభలలో దరఖాస్తులు పెట్టుకున్నారు, ఇండ్ల అవసరం చాలా తక్కువగా ఉందని గ్రహించాం, వారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5లక్షలరూపాయలు మంజూరు చేస్తాము, ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్దిదారుల బ్యాంకుఎకౌంటులోకిజమచేయడం జరుగుతుంది.అనంతరం బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామం (హిందూ స్మశాన వాటిక) ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రారంభించిన పోచారం . ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ,తోపాటు పాలకవర్గం ప్రతినిధులు,ఇతరప్రజాప్రతినిధులు ,నాయకులు, అధికారులు, ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో వసంత పంచమి కరపత్రాల ఆవిష్కరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఫిబ్రవరి మూడు వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు అక్షరాభ్యాస కార్యక్రమంప్రతిఏటానిర్వహిస్తున్నాముఈకార్యక్రమంకరపత్రాలను కమిటీ సభ్యులు శనివారం విడుదల చేయనైనది .ఈ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మూడు సంవత్సరాలు ఆపై చిన్నారులువినియోగించుకోగలరని కోరుచున్నాము. వేద పండితుల సమక్షంలో యజ్ఞ సహితంగా ఈ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాము. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు అని మా మనవి.

## మద్దెల గంగారం కుటుంబాన్ని పరామర్శించిన బారాస నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండలం ఎస్సీ కాలనీ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మద్దెల రాములు,లక్ష్మన్‌ల తండ్రికీ శే మద్దదెల గంగారాం అనారోగ్య కారణంతో మరణించారు .ఈ విషయం తెలియటంతో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. జుబెర్ తో పాటు యువ నాయకులు శివ కుమార్ సూరి ,కార్యకర్తలు సంజయ్ మోస్రా పసుల ప్రశాంత్, కొత్మీర్కర్ విజయ్,కొండ్లేపు గణేష్ ,అరేపల్లి సాయగౌడ్ ,సూర్య అభిలాష్ , గంధపు విజయ్, కార్లం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ పాలకవర్గం వీడుకోల సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం సభ్యుల వీడ్కోలు సమావేశంలో కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ ప్రజలకు మనం చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని, పదవులు శాశ్వతం కాదన్నారు. చైర్మన్ జంగం గంగాధర్ పదవీకాలంలో విజయ వంతంగా పూర్తి చేశన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, కమిషనర్ శ్రీ హరిరాజు,తహసిల్దార్ వరప్రసాద్, వార్డ్ సభ్యులు, జిల్లా కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ ,కృష్ణ రెడ్డి ఎజాస్,అంజి రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు మధు, గోపాల్ రెడ్డి షాహబ్, అజీమ్, పిట్ల శ్రీధర్,నార్ల రవీందర్,నార్ల సూరి,గుడాల నగేష్, డైరెక్టర్ సాయిలు,మన్నన్,రాయిస్,జహీర్,నాయకులూ ప్రజా ప్రతినిదులు,పాల్గొన్నారు

## సంతృప్తికరంగా పాలన సాగించాం



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి, కార్మికులకు ,మెప్మా సిబ్బందికి కౌన్సిలర్లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ తూము పద్మశారత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ సంతృప్తి కర మైన పాలన ప్రజలకు అందించామని అన్నారు. 5 సంవత్సరాల తమ పరిపాలనలో ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలను వివరించారు. కరోనా సమయంలో వచ్చిన ఒడిదోడుకులను సైతం సమర్ధవంతంగా ఎదుర్కొన్న మన్నారు. పరిపాలనలో తమకు సహాయ సహకారాలు అందించిన కౌన్సిలర్ లు ,అధికారులు మున్సిపల్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ ఏసిపి శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 26-01-2025


# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

## అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతి నిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్య మంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవ హరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించు కోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్‌కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ కాలమానినీ జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్తీ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ 2025-26 సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా ను అన్ని విభాగాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థాయిలో నిలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు శ్రీనివాసరావు, జీవన్, శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రాజు, ప్రధాన కార్యదర్శి భూపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, జిల్లా కోశాధికారి ప్రసాద్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సోమరాజు, అంబదాసరావు, యూసుఫ్ అలీ, బాబు, అప్సర్, జాన్, సత్యపాల్, రవి కిరణ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సోదరి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం అక్కయ్య తోటకూరి సరోజినీ (వయస్సు 75 )ఆనారోగ్యంతో శనివారం ఉదయం చింతకాని మండలం రేపల్లెవాడ లో మరణించారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రోజున ముగ్గుల పోటీలు నిర్వహించారు ఇందులో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు తెలంగాణ పండుగ సాంప్రదాయ తగ్గట్టుగా ముగ్గు వేయడం అందరినీ ఆకట్టుకుంది ప్రతిభ చాటిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ కవిత అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు

# బీర్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ కిడ్స్ అందజేసిన మున్నూరు కాపు యువత




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగే 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్నూరు కాపు యువత బీర్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ,జెడ్పిహెచ్ఎస్ బీర్కూర్ మార్చ్ ఫాస్ట్ సంబంధించిన విద్యార్థిని ,విద్యార్థులకు మార్చ్ఫు స్టిక్స్ అందజేశారు. బీర్కూరు మండల కమిటీ యువత ప్రిన్సిపాల్ వెంకట్ , మేకల గాలు అమ్మ నాన్న జ్ఞాప కార్థం పంపిణీ చేయడం జరిగింది. మండల మున్నూరు కాపు యువత అధ్యక్షులు బోడ మీది సాయి, ఉపాధ్యక్షులు ధర్మతేజ, సాయికుమార్ గండయటం గంగాధర్, మందవాద రాజు, మద్నూర్ శంకర్,యమ నవీన్,మేకల రాములు, భోనగిరి అనిల్, పాల్గొన్నారు .

# అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి తహసిల్దార్ వేణుగోపాల్

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం






పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసిల్దార్ పిల్లలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు అనంతరం ఓటర్ల చే ప్రతిజ్ఞ చేయించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ వంతు ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు ప్రజాస్వామ్యానికి ఓటే పునాది ఇలాంటి ఓటు రాష్ట్ర, దేశ భవిష్యత్తును మార్చేస్తుందని అని అన్నారు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ గిరిధర్ శీతల్ కార్యదర్శి బలరాం తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలి...

## .ప్రిన్సిపల్ గంగాశంకర్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గురుకుల పాఠశాలలోని విద్యార్థులు మంచి చదువులు చదువుతూ ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ గంగాశంకర్ పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రం శివారులోని బాలికల గురుకుల పాఠశాలలో శనివారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ గంగాశంకర్ మాట్లాడుతూ.విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య మొదటి మెట్టని,వార్షిక పరీక్షల అనంతర కాలం చాలా ముఖ్యమైందని,తమతమ లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టపడి చదవాలన్నారు.విద్యార్థులు ఏకాగ్రతతో నిబద్ధత చూపి పైతరగతులు వెళితే దేశానికి మార్గదర్శకులు అవుతారని అన్నారు.గురుకుల పాఠశాలలో ఉండే క్రమశిక్షణ జీవితంలో కూడా అలవర్చుకొని దేశానికి మార్గదర్శకం కావాలని సూచించారు.కాగా తల్లిదండ్రులకు తాము పుట్టిన ఊళ్లకు దూరంగా ఉండి ఇన్నాళ్లు గురుకుల పాఠశాలలో చదివి తోబుట్టువులుగా బంధాలు అల్లుకొన్న బాలికలు పరీక్షల తర్వాత తామంతా విడిపోతున్నాం అంటూ కంటతడి పెట్టారు. పలువురు బాలికలను ఉపాధ్యాయునిలు, టీచర్లు వారిని ఓదార్చారు. తమ సహచరులను విడిచి ఇకనుండి దూరమవుతున్న కారణంగా పాఠశాల ఆవరణలో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది.అంతకు ముందు కనుల పండుగగా జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.నాటికలు, కవితలు పాటలతో పోటాపోటీగా సాగిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నెహ్రూ యువక కేంద్రం వారి ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మేరా యూవ భారత్ మహెూత్సవంలో భంగంగా నెహ్రు యూవ కేంద్రం ఆధ్వర్యంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంన్నీ ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచంలో 100 కోట్లు ఓటు హక్కు కలిగిన ప్రజాస్వామ్యమైన దేశం భారతదేశం ఒక్కటే ఓటు హక్కు ద్వారానే దేశ ప్రగతిని మార్చగలిగే వజ్రాయుధం ఓటు అలాంటి ఓటు నమోదు ఓటు వేసే బాధ్యతా యుతమైన కార్యక్రమంలో నేటితరం యువత ముందుకు సాగాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుభాష్ గౌడ్ ,జగన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ బారాస నాయకులు రోడ్డ వెంకట్ ను పరామర్శించిన బారాస నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసుర్లాబాద్ మండలం కాంషెట్టిపల్లి గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రొడ్డ వెంకట్ బైక్స్కిడ్అయిపడిపోవటం వలన గాయాలు అవడంతో ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,బాన్సువాడ పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మన్ షేక్ జుబేర్ శనివారం పరామర్శించడంజరిగింది.ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు గౌడ్,టేకూర్ల సాయిలు ,శివ కుమార్ సూరి,సంజయ్ ఉన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఉదయం 9 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించ నున్నారు. రిపబ్లిక్ డే వేడుకకు ప్రజా ప్రతి నిధులు, పుర ప్రముఖులు విచ్చే యనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో నిర్వహించిన సమీక్షలో సూచించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులతో ఐ.డీ. ఓ.సీలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంభందిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

# చిన్న కొడపగల్ రామలింగేశ్వర ఆలయం నుండి పండరీపూర్ వరకు పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



మండలంలోని చిన్న కొడపగల్ రామలింగేశ్వర ఆలయం నుండి ప్రతి సంవత్సరం మాదిరిగానే మల్లూరు విట్టల్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో పండరీపూర్ దిండి యాత్ర శనివారం నాడు ప్రారంభమైంది మహారాష్ట్రలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పండరీపూర్ వరకు పాదయాత్ర కొనసాగనుంది దాదాపు 350 కిలోమీటర్లు 15 రోజుల సమయం పడుతుంది పండరిపూర్ విఠలేశ్వరుని దర్శనం అనంతరం గోపాల కాల అయిన రోజు తిరిగి ప్రయాణం అవుతారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అశోక్ మహారాజ్ మరియు చిన్న కొడపగల్, ధర్మారం భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## లక్ష డప్పులు వేయి గొంతుకలు విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ చిన్నగుడూరు మండల కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఎమ్మెస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ చిన్నగూడూరు మండల ఇన్చార్జి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిర్మాణాలలో భాగంగా నడుచున్న గూడూరులో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఎం ఎస్ పి పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పొలెపాక ఎల్లయ్య మాదిగ గారి ఆధ్వర్యంలో MRPS మండల కమిటీ నూతన నిర్మాణం చేయడం జరిగింది. చిన్నగూడూర్ మండల అధ్యక్షులుగా తుడుం ప్రభాకర్ మాదిగ అధికార ప్రతినిధిగా జినక శేఖర్ మాదిగ ఉపాధ్యక్షుడిగా మెట్టు మహేందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి పోలేపాక పరశురాములు మాదిగకార్యదర్శి కాంచన పెల్లి ఉపేందర్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకారపు సారయ్య మాదిగ కాంచన పెల్లి మల్లయ్య మాదిగ పట్ల గంగన్న మాదిగ దుబ్బా ఉప్పలయ్య దొడ్డల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాది

### ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తెరగాలి

### జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాదిగా నిలుస్తోందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరు ఎంతో విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం, వీడియో క్లిప్ ద్వారా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సందేశం వినిపించారు. తదుపరి ఓటర్లతో.. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎన్నికల్లో 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఓట్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఆయా పార్టీల వారు ప్రచార అనుమతుల కోసం ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకునేలా అనుమతుల ప్రక్రియను సులభతరం చేసిందన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను గమనిస్తే ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా సి-విజిల్ వంటి యాప్ లను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందని అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతున్న ఓటింగ్ వ్యవస్థ వల్ల అధికార మార్పిడి ప్రక్రియ సాఫీగా జరుగుతోందని, ఇది దేశాభివృద్ధికి కూడా దోహదపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎంతో కీలకమైన ఎన్నికల ప్రక్రియ నిరాటంకంగా జరిగేందుకు అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఎన్.సీ.సీ క్యాడెట్లు తదితరులు సైతం తమవంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఇదివరకు ఏడాదికి ఒక పర్యాయం చేపట్టేదని, ప్రస్తుతం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. 17 సంవత్సరాల వారు కూడా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరు జాబితాలో పేరు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా పలువురి నుంచి వచ్చిన అభ్యర్థనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటూ ఈ.సీ.ఐకు ప్రతిపాదిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజలు ఎవరైనా సరే కలెక్టరేట్ తో పాటు సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సంప్రదించి ఎన్నికలతో ముడిపడిన అంశాలపై తమ సలహాలు, సూచనలను అందించవచ్చని తెలిపారు. ముఖ్య అతిథి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ., స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని, నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు నాగుల సాయమ్మ, కొట్టూర్ ఇందిరా, అవధూత భూమయ్య, మెరుగు ఒడ్డెమ్మ, అంకం సుశీల, వై.నర్సయ్యలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కొత్తగా నమోదైన యువ ఓటర్లు నబీలా నూరిన్, లోకేష్ గౌడ్ అంబటి, షేక్ సుమేర్, సయ్యద్ అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ ఇర్ఫాన్, రాచర్ల భవన్ కుమార్ లకు కొత్త ఓటరు ఐ.డీలను అందించి సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా స్వీప్ అధికారి సురేష్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

## నేడు గార్లపాడులో నాలుగు పథకాలు లాంఛనంగా ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో అమల్లో భాగంగా జనవరి 26న లాంచనంగా ప్రారంభించడానికి నిర్ణయం మేరకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలు ఆదివారం గార్లపాడు గ్రామంలో నూరు శాతం అమలు చేసే దానిలో భాగంగా మండల పరిధిలోని గార్లపాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు గార్లపాడు గ్రామంలో జరుగుతున్నట ువంటి కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం తమకు అర్హత ఉన్న తమకు వద్దని తమకు కేటాయించిన రెండిళ్ళు నిరుపేదల కేటాయించాలని దాతృత చాటుకున్నారు. గ్రామానికి చెందిన మధిర శ్రీనివాస్ రెడ్డి ఇనుకుళ్ళ సుధాకర్ రెడ్డి లకు గత రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి గ్రామంలో అర్హత ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ నిరుపేదలకు ఇవ్వాలని లిఖిత పూర్వకంగా పంచాయతీ కార్యదర్శి కి వినతి సమర్పించారు. గ్రామంలో ఇల్లు మంజూరైన తమకు వద్దని నిరుపేదలకు కేటాయించాలని కోరిన శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి, అలవాల జనార్ధన్ , అలవాల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు..భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు కావొస్తున్న సందర్భంగా బిజెపి గల్లీ నుంచి ఢిల్లీ వరకు "హమారా సంవిధాన్" హమారా స్వాభిమాన్ అనే నినాదంతో సంవిధాన్ గౌరవ అభియాన్ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి, ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం, అందించే లక్ష్యంతో మనకు హక్కులను, విధులను కల్పించి రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను గుర్తు చేస్తూ ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం అన్నారు. నేటి తరం, రాబోయే తరాలు రాజ్యాంగాన్ని, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమసమాజం ఏర్పడలన్నా ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం అందాలన్న రాజ్యాంగం గురించి, అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలన్నారు. రామాయణం, మహాభారతం పవిత్ర గ్రంథాలతో సమానంగా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని, ఆచరిస్తుంది బిజెపి కాని కాంగ్రెస్ కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని ఖుని చేస్తూ అడుగు అడుగున అంబేద్కర్ ను అవమానించి ఓటు బ్యాంకు కోసం అంబేద్కర్ పేరు చెప్పి విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు కోళ్లగొట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. దీన్ని బిజెపి కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు బూత్ స్థాయిలో రాజ్యాంగం విలువలు, అంబేద్కర్ జీవిత చరిత్రను నేటి యువతరంలోకి తీసుకెళ్లాలని, దానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు కొండా ఆశన్న, మాయావర్ సాయిరాం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దీక్షా స్వాముల మండల పూజ మహోత్సవంలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , పోచారం శంభు రెడ్డి. అనంతరం 35 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ మంగళగిరి చేర్యాల నరసింహ గురు స్వామి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సరస్వతీ స్వాముల మండల పూజలో పాల్గొన్న పోచారం. ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నాయకులు మావురం శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ప్రజలకు విద్యార్థులకు తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ శనివారం రోజున పత్రిక ప్రకటనలో గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశంలోని గణతంత్ర దినోత్సవాన్ని, అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటామని ప్రతి సంవత్సరం జనవరి 26 తారీకు భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు అయితే గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి, ఎందుకు జరుపుకుంటారు. అనేది చాలామందికి తెలియదు ఘన అంటే సమూహం, తంత్రం అంటే సూత్రం రాయటం గణతంత్రం అంటే సమూహం కోసం సూత్రం రాయటం. మన భారత దేశంలోని అనేకమైన జాతులు మతాలు కలసి ఒకటిగా జీవించే మానవ సమూహాల కోసం రాయబడింది మన రాజ్యాంగం. దానిని ప్రవేశ పెట్టిన రోజునే గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన అన్నారు

## ఘనంగా లయోలా పాఠశాల వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థుల నృత్యాలు ఆట పాటలతో బోధన్ పట్టణంలోని లయోలా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం పట్టణ శివారు లోని ఓ ఫంక్షన్ హాలులో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృ త్యాలు వేషధారణ పోటీలు అలరించాయి. విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతామని కరస్పాండెంట్ సురేష్ అన్నారు.విద్యార్థుల ప్రతిభ పాటవాలకు వారి తల్లి దండ్రులు ముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్యాంసుందర్, ఉపాధ్యాయులు శంకర్,శోభ, గంగామణి, జయ, సరిత, అనిత, కవిత, కరుణ , పద్మ, వరలక్ష్మి, అశోక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా బోధన్ పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి రైల్వే గేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకొని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ విట్ఠల్, సీఐ వెంకటనారాయణ,ఆర్ఐ లు వరుణ్ ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 4 పథకాలు నేడే షురూ

ముందుగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామంలో నాలుగు పథకాలను సంతృప్త స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే.. ఆ గ్రామంలో నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఎంత మంది ఉంటే అంత మందికీ మంజూ రు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 622 రెవె న్యూ మండలాలు ఉ న్నాయి. వీటిలో మండలానికి ఒక గ్రామం చొప్పున 622 గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు కానున్నాయి. కానీ, హైదరాబాద్‌లోని మండలాలకు రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా పథకాల ఆవశ్యకత లేనందున.. మిగతా జిల్లాల్లో ఉన్న 606 మండలాల్లోని 606 గ్రామాల్లో మొత్తం నాలుగు పథకాలను అ మ లు చేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి.. నారాయణపే ట జిల్లా కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభిస్తారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మంజూరు పత్రాలను అందజేస్తారు. రేషన్ కార్డులు కూడా ఇస్తారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
26-01-2025
5

### బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలు..

# ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో ఉద్యమాల?

- త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులను ఆదుకుంటున్నామంటూ ధర్నాలు చేసేది ఇక్కడ కాదు ఢిల్లీలో వచ్చేయండి
- 2023 కన్నా ముందు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్
- త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మారింది మీహాయంలోనే కదా?
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపణ



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

2023 కన్న పూర్వం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు కొనసాగుతున్న సందర్భాలలో ఉత్తరభాగం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ రెండు సార్లు మార్చి మూడవసారి టిడిపి పబ్లికేషన్ జరిగిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం భువనగిరి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గజిట్ ప్రకటించడంతో ఉత్తరభాగం రైతులు తోపాటు తన నియోజకవర్గంలోని 23 గ్రాముల రైతులు భారీగా నష్టపోతున్నారని, కాంగ్రెస్ ఎన్నో ఉద్యమాలు చేపట్టిన లేకపోయిందని ఆయన వివరించారు. భారతీయ జనతా పార్టీ, టిఆర్ఎస్ పార్టీల నాయకులు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం, అలైన్మెంట్ను మారుస్తాం అంటూ కలెక్టరేట్ ముందు ధర్నాల పేరిట మళ్లీ అన్నదాతలకు మోసం చేసేందుకు ప్రయత్నాలు జరుపుతున్నారని ఆయన ఆరోపించారు. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే బాల శేఖర్ రెడ్డి చేసిన వెంచర్ ను కాపాడుకునేందుకు అలైన్మెంట్ మార్పులు చేర్పులు జరిగినట్లు ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు పరిచయంత పార్టీ, బిర్ఎస్లో కలిసి మజిలీ చేశారని ఎమ్మెల్యే వివరించారు. గతంలో ఈ అలైన్మెంట్ను మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని తెలిపారు. మూడు సంవత్సరాలుగా ఈ ప్రక్రియ పూర్తయిందని ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్నిహితంగా ఉంటారని ఆయన ప్రధానమంత్రి తో చెప్పి ఉత్తరభాగం అలైన్మెంట్లో 28 కిలో మీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేర మార్పించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. దొంగ ధర్నాలు చేయటం మానుకోవాలని కోరారు. ముసలి కన్నీరు కాల్స్ తో రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్రానికి పెట్టబడును తెచ్చేందుకు దావోస్ లో చేపట్టిన ప్రయత్నాల భాగంగా రాష్ట్రానికి 1.79 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అధికారంలో వచ్చిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఎంతవరకు సమంజసమన్నారు. ఈ సమావేశాలు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగటం నా పూర్వజన్మ సుకృతం

### మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగర ప్రజలకు సేవ చేయడం తన పూర్వజన్మ సుకృతం అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ...ఈ 5 సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేసే అవకాశం రావటం చాలా ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించే క్రమంలో రాత్రినక పగలనక కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా అందగా నిలిచిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కార్మికులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్క అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సాక్షిగా నిలిచి ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, కమిషనర్ దీలిప్ కుమార్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

### నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా ముగ్గులు వేసిన అధికారులు






టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

14వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆధ్వర్యంలో నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా ముగ్గులు వేసారు. అనంతరం గ్రామస్తులు, కార్యాలయం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. 1950 లో భారత ఎన్నికల సంఘం స్థాపన దినాన్ని పురస్కరించుకుని. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పై యువతకు అవగాహన పెంచడం, 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, గానుగుపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఓటరు దినోత్సవంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఈర్యాలీ కొనసాగింది.అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ ధన్వాల్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువకులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని,నిర్ణీత వయసు పూర్తయిన వెంటనే ఒకటరుగా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత అంద రిపై ఉందన్నారు. అలాగే మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో గ్రామ వీదుల్లో ర్యాలీ నిర్వహించి ఓటరు నమోదు,అవశ్యాకతపై అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఏవో సిద్ధిరామేశ్వర్,ఉప తహసీల్దార్ అనూష, ప్రభుత్వ ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సుధాకర్ దశ దినకర్మకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు తడకమల్ల సుధాకర్ గారు ప్రమాదవశాత్తు బిల్డింగ్ మీద నుంచి పడి చనిపోవడం జరిగింది. వారి దశ దినకర్మ రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 8000 రూపాయలు అందించి కాంగ్రెస్ పార్టీ, వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం సూరయ్య, వీరబోయిన రాములు, కటకం వెంకటేశ్వర్లు,ముత్యాల వెంకటేశ్వర్లు,కటకం కిష్టయ్య, కటకం ఉప్పలయ్య, కటకం శ్రీను, పెద్దబోయిన అజయ్,వీరబోయిన గంగరాజు, మాచర్ల అనిల్ , బొంకూర్ నాగయ్య, బొంకూర్ రమేష్, బొంకు రవి, మల్లెపాక సుమన్, బొంకూర్ జలంధర్, మల్లె పాక నాగరాజు, బొంకూర్ రంజిత్, కొండగడుపుల నవీన్,దంతాలపల్లి సుందర్,తడకమళ్ళ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## 31న ఉస్మానియా ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన

అక్కడి వైద్య విద్యార్థులు, బోధనా సిబ్బందికి వేర్వేరుగా హాస్టల్ భవనాలు నిర్మించాలని చెప్పారు. పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనీ, రాకపోకల కోసం నలువైపులా రహదారులు ఉండాలనీ, దానికోసం అవసరమైనచోట్ల ఇతర మార్గాలను కలిపేలా అండర్పాస్లు నిర్మించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, సహాయకులు, పరామర్శకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్గ్రౌండ్లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. డార్మిటరీ, ఫైర్స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపీలు నిర్మించాలని ఆదేశించారు. మరణించిన వారి పిల్లలు విదేశాల్లో స్థిరపడుతుండటంతో వారు వచ్చేందుకు రెండు, మూడు రోజులు పడుతోందనీ, అప్పటి వరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. అవయవాల మార్పిడి, అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్లు వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలనీ, ఏదో కోల్పోతున్న భావన ఉండరాదని అన్నారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మోడల్ విలేజ్గా రేపల్లె వాడ ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేపటి నుండి అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు చింతకాని మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణలను అందజేయనున్నారు. దీనిలో భాగంగా చింతకాని మండలంలో రేపల్లెవాడ గ్రామాన్ని ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ను అందించనున్న అధికారులు.రేపల్లె వాడ మోడల్ విలేజ్ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసి న ఖమ్మం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,గ్రామ ప్రజలు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో ముగ్గుల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.5వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు తెలంగాణ పండుగ సాంప్రదాయ తగ్గట్టుగా ముగ్గు వేయడం అందరినీ ఆకట్టుకుంది. ప్రతిభ చాటిన విద్యార్థిను లకు ప్రిన్సిపాల్ కవిత అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు



## నేషనల్ గేమ్స్కు డిప్యూటీ కమిషన్ గా ఈగ సంజీవరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖాండ్ లో జరగనున్న నేషనల్ గేమ్స్ కు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి డిప్యూటీ చీఫ్ డి మిషన్ గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరిని డిప్యూటీ చీఫ్ కమిషన్ లుగా నియమించగా జిల్లాకు చెందిన ఈగ సంజీవ్ రెడ్డికి అందులో ఈ విశిష్ట గౌరవం దక్కడం విశేషం. జాతీయ క్రీడలకు డిప్యూటీ చీఫ్ మిషన్ గా ఈగ సంజీవరెడ్డి నియమితులు కావడం పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి నర్సయ్య, జిల్లా కార్యవర్గం క్రీడా సంఘాల బాద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## నాగులవంచలో జాతీయ ఓటర్ల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నాగులవంచ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి బుద్దే. చిరంజీవి గ్రామస్తులతో,ఓటర్ల తో ప్రతిజ్ఞ చేప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,గ్రామ పెద్దలు ముత్తినేని వెంకటేశ్వర్లు, వంకాయలపాటి రోశయ్య, ఆలస్యం శంకర్, యేసు గోపయ్య ,బైరు రమేష్,అంగన్వాడీ టీచర్స్మణి, చంద్రకళ,సుజాత, గ్రామపంచాయతీ సిబ్బంది తురక వెంకటేశ్వర్లు,మంద రాజ్కుమార్, మార్కపుడి రాంబాబు,కందిమల్ల బుచ్చిబాబు,పడిశాల గోపి, షేక్ భాషాసాహెబ్,భహాటం ఫణిరాజు, దేశబోయిన కొండలు,కంభం పద్మ, వోర్సు పుష్ప,పడిశాల యశోద, రాళ్ళబండి వెంకట నాగ సురేందర్ రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మురికీపూడి నాగరాజు,ఐకెపి విఓఏ లు విక్టోరియా,హెప్సిభా, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-01-2025)_times of varha main (13-2).qxd 1/26/2025 7:14 AM Page 6





# బీజేపీ నుంచి సీఎం పదవి ఆఫర్ : మనీశ్ సిసోడియా



**న్యూఢిల్లీ :** తీహార్ జైలులో తానున్న సమయంలో తనకు ముఖ్యమంత్రి పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు మనీశ్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. " నేను జైల్లో చాలా ఇబ్బందులు పడుతున్నానని బీజేపీకి అర్థమైంది. నా భార్య అనారోగ్యంగా ఉందని, కుమారుడు చదువుకుంటున్నాడని తెలుసు. అప్పుడు వాళ్లు నాకు ఓ అల్టిమేటమ్ ఇచ్చారు. ' అరవింద్ కేజ్రీవాల్‌ను వదిలేయ్. లేదా జైల్లోనే మగ్గిపో' అని చెప్పారు. నేను బీజేపీలో చేరితే ఆప్ ఎమ్ఎల్ఏల కూటమిని విచ్ఛిన్న చేస్తామని చెప్పారు. నన్ను ముఖ్యమంత్రిని చేస్తామని ఆఫర్ ఇచ్చారు. ఆ ఆఫర్‌కు అంగీకరించక పోతే సుదీర్ఘకాలం జైల్లోనే ఉండేలా చేస్తామని బీజేపీ బెదిరించింది" అని సిసోడియా ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ' ఇదే వారి విధానం. ఇతర పార్టీల నుంచి నేతలను కొనుగోలు చేస్తారు. బీజేపీని వ్యతిరేకించే ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటారు. వారు మాట వినకపోతే తప్పుడు కేసులతో జైలుకు పంపిస్తారు. స్కూళ్లు, ఆస్పత్రులు, ప్రజల అవసరాలతో వాళ్లకు పట్టింపు లేదు. కేవలం అధికారం కోసమే ఆరాటపడుతారు. " అని సిసోడియా దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన కేసులో సిసోడియా 2023లో అరెస్టయిన సంగతి తెలిసిందే.న దాదాపు 17 నెలల పాటు కస్టడీలో ఉన్న ఆయనకు గత ఏడాది ఆగస్టులో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జాంగ్‌పురా నుంచి ఆయన పోటీ చేస్తున్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేట ట్టు చూడాలని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో ఆమె మాట్లాడుతూ రైతులం దరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె అన్నారు.

## బోనకల్‌లో ఓటు హక్కుపై మానవహారం

పాల్గొన్న తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి ఎస్సై కడగండ్ల మధుబాబు,



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో 15వ జాతీయ దినోత్స వం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం ప్రధాన కూడలిలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎస్సై కడగండ్ల మధుబాబు, ఎంఈఓ దామాల పుల్లయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సూర్యాపేటలో మన్నా చర్చి నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .తుంగతుర్తి నియోజకవర్గం నుండి జిల్లాప్రధాన కార్యదర్శిగా వి పి దానియేలు,జిల్లా ఉపాధ్యక్షులుగా మందుల బాబురావు, స్వామి దాసు, సహాయ కార్యదర్శిగా సీమోను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన విపి డానియల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి క్రైస్తవుల సంక్షేమము కొరకు, సేవకుల అభివృద్ధి కొరకు పని చేస్తానని చెప్పినారు .అనంతరం జిల్లాలోని ప్రజలందరి నిమిత్తము ప్రార్థనలు చేసి, ముగించడం జరిగినది.

## ఇందిరమ్మ పేరు పెడితే ఇండ్లు ఇవ్వం..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రస్తకే లే దని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సం జయ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని ఎస్‌బిఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావుతో పాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారందరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ కాషాయ కండువాలు కప్పారు. అనంతరం జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్‌కార్డులపై సిఎంతో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడాపెట్టాల్సిందేనని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టి పారేశారు. గత పదేళ్లలో పాలించిన సర్కార్ 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకుందని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 2014 నుండి నేటివరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి..ఎంతమందికి ఉద్యోగాలిస్తామన్నారు.. ఆచరణలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి.. శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. 'నరేంద్రమోడీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బిజెపిలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవికు సాదర స్వాగతం. మా పార్టీ మీ చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుంది' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపిలో చేరుతామని చాలామంది వస్తున్నారని, అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని చేర్చుకోబోమన్నారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్రమంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైందని, ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ కమలానిదేనని అన్నారు

# భువనగిరిలో ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల ధర్నా





(మొదటి పేజీ తరువాయి)..

కోల్పోయిన ఉత్తర భాగం రైతాంగం ప్రస్తుతం భారీగా మళ్లీ భూములు కోల్పోయే పరిస్థితులు దాపురించ బోనున్నాయని డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. దక్షిణ భాగం అలైన్మెంట్ 30 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్లకు ఎలా మార్చబడిందో అదే విధంగా ఉత్తర భాగం అలైన్మెంట్ ను కూడా 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేర రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే తాము కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్పులు జరిగే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్రిబుల్ ఆర్ తో తీవ్రంగా నష్టపోతున్నమని ఉత్తరభాగం రైతులు తమ దృష్టికి తెచ్చిన సందర్భంగా శాంతియుతంగా రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తాము ధర్నా నిర్వహించేందుకు నిర్ణయించడంతో స్థానిక పోలీసులు చివరి నిమిషంలో ఇస్తామని చెప్పడంతో తాము ఉదయాన్నే ఏర్పాట్లు చేసుకుంటే పోలీసులు అందుకు భిన్నంగా వివరించారని ఆరోపించారు. అదేవిధంగా నాయకులు శాంతియుతంగా జిల్లా కలెక్టర్ తో కోరగా వారు డెలికేషన్ తీసుకొని రమ్మని ఆఖరి నిమిషంలో కార్యాలయం నుండి వెళ్లిపోయారని ఆరోపించారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పు పాలన ఇలానే ఉంటుందని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేశారని, కాగా ఈ రకంగా ప్రజా ప్రతినిధులను అవమానపరిచే విధంగా మీ ప్రభుత్వం ఎంత రంగం వ్యవహరించడం సరికాదని, దేనికి సంకేతం అని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు.దక్షిణభాగం అలైన్మెంట్లో మార్పులు జరిగిన విధంగా ఉత్తరభాగం అలైన్మెంట్ 40 కిలోమీటర్ల మేర మార్చాలంటూ డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాజకీయాల అతీతంగా చేపట్టుతున్న ఉద్యమాలను అణచివేయాలని చూస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ ఎంపీలను ఎమ్మెల్యేలను రైతులు తమ గ్రామాలలో తిరగనియ్యక పోవచ్చునని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. అంతేగాక రైతుల సహకారాలతో విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపీలు, ఎంఎల్ఏలు ఎందుకు రైతులు పక్షాన మాట్లాడలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయాలకతీతంగా ఈ ప్రాంత రైతుల సంక్షేమం కోరుతూ వారికి న్యాయం జరిగేంతవరకు దక్షిణ భాగం అలైన్మెంట్లో జరిగిన మార్పులు కనుగుణంగా ఉత్తర భాగం అలైన్మెంట్ కూడా మార్పులు జరగాలన్నారు. భూసేకరణ 2013 చట్టంలో రూపొందించిన ప్రతిపాదనలు కనుగుణంగా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వంతో డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి



కార్యక్రమాలకు గాను పలుమార్లు ఈ ప్రాంత రైతులు తమ విలువైన భూములను కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. మళ్లీ త్రిబుల్ ఆర్ పేరిట అశాస్త్రీయంగా రైతుల భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తే వారు సర్వంకోల్పే ఆస్కారం ఉందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉత్తర భాగం రైతుల సంక్షేమం కోరుతూ, దక్షిణభాగం అలైన్మెంట్లో చోటు చేసుకున్న మార్పులు కనుగుణంగా ఈ ప్రాంతాల్లో కూడా 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేరకు పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు కొత్త మహేంద్రా రెడ్డి కాసం వెంకటేశ్వర్లు ఏనుగు రవీందర్ రెడ్డి పి.జె మహేందర్ రెడ్డి ఫకీర్ రాజేందర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు వేద నాయకులు పాల్గొన్నారు.

- దక్షిణ భాగం లైన్మెన్మెంట్ లోమార్పులు ఉత్తర భాగం అలైన్మెంట్ ను మార్చాలి..
- త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల పక్షాన ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం
- భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

# ప్రజలే నా ఊపిరి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






శాస్త్రీయంగా చేపట్టిన త్రిబుల్ ఆర్ ఉత్తరభాగం అలైన్మెంట్ ను దక్షిణభాగం అలైన్మెంట్లో చోటు చేసుకున్న మార్పుల తరహాలో మార్చేంతవరకు రైతులే నా ఊపిరిగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తానని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ బిజెపి సిపిఎం రాజకీయ పార్టీల మద్దతుతో చేపట్టిన మహా ధర్నాలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకత్వం పాల్గొని. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా తాము ధర్నా నిర్వహించేందుకు నిర్ణయిస్తే పోలీసులు ఉదయాన్నే తాము వేసుకున్న టెంట్లను కుర్చీలను ఎత్తుకెళ్లటం ఎంతవరకు సమం జసమని ఆయన అన్నారు. అఖిలపక్ష నాయకులందరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి నీతి పత్రం ఇవ్వాలనుకుంటే బాధ్యతారాహిత్యంగా ఆయన వెళ్లిపోవడం ఇంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి విచారం వ్యక్తపరిచారు. ఏ ప్రభుత్వంలోని అధికారులైన ఇలా ప్రతిపక్ష నాయకులు ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్ర స్థాయి నాయకులతో వివరించడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. ఈ అఖిలపక్ష ధర్నాకు ఉత్తరభాగం త్రిబుల్ ఆర్ రైతు సంఘం గజ్వేల్ తూప్రాన్పూర్ తదితర మండలాల కు చెందిన త్రిబుల్ ఆర్ బాధితులు అన్నం సద్దులతో తరలిరావటం విశేషం. రాచకొండ పోలీసులు కలెక్టరేట్ కొచ్చే దారులన్నిటిని పోలీస్ బందోబస్తు చెక్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఏ ఒక్కరిని ధర్నాలో పాల్గొనకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఏదేమైనాప్పటికీ త్రిబుల్ ఆర్ రైతుల పక్షాన తాను అలు పెరుగని పోరాటాన్ని నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చేంత వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు.